## పోలీసుస్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మనుబోలు పోలీస్ స్టేషన్లను ఎస్పీ కృష్ణకాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ల రికార్డులు పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం

05లో

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి**



నేటి దినపత్రిక సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 11 ఆగస్టు 2024 | పేజీలు 8

## బాలికల గురుకుల పాఠశాల తనిఖీ

**రికార్డుల పరిశీలించిన జిల్లా కలెక్టర్**



2లో

## వీపీఆర్ దంపతులతో పోలంరెడ్డి దినేష్ రెడ్డి



**నెల్లూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులను తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం మాగుంట లేఅవుట్‌లోని వీపీఆర్ నివాసానికి చేరుకున్న దినేష్‌రెడ్డి.. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతానికి సంబంధించి వారితో చర్చించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని కలిసిన వారిలో పోలంరెడ్డి దినేష్ రెడ్డితోపాటు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.



# పెళ్లి కల వచ్చిందోచ్ !

- కళ్యాణ మంటపాలకు డిమాండ్
- కిటకిటలాడుతున్న వస్త్ర దుకాణాలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

శుభకార్యాలు, పూజలు, వ్రతాలకు శుభమాసం శ్రావణమాసం. దీంతో ఇప్పటికే ఆలయాల్లో శ్రావణమాసం పూజలు, వ్రతాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఇప్పుడు పెళ్లి బాజీలు మోగుతున్నాయి. గత నాలుగు నెలలుగా పెళ్లి బాజాలు మోగక కల తప్పిన కల్యాణ మండపాలకు కళ వచ్చింది. వివాహ సమయంలో జ్యోతి ష్యం, పంచాంగం శుభ ముహూర్తాలకు ప్రాధాన్యతనిస్తారు. అయితే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సరైన ముహుర్తాలు లేక శుభకార్యాలకు బ్రేక్ పడింది. దీంతో పెళ్లి బాజాలు మోగక కల్యాణ మంటపాలు కళ తప్పాయి. శుభకార్యాలపై ఆధార పడ్డ వ్యాపారాలు వెలవెలబోయాయి. శ్రావణ మాసం ప్రారంభం కావడంతో జిల్లాలో పెళ్లిళ్ల సందడి మొదలైంది. దాదాపు శ్రావణ మాసమంతా మంచి రోజులే కావడంతో ఓ పక్క పెళ్లిళ్ల హడావిడి, మరో పక్క గృహ నిర్మాణాలు, శంకుస్థాపనలు జోరందుకున్నాయి. బుధవారం నుంచి మొదలైన పెళ్లి బాజాల మోత వచ్చేనెల 4తరువాత ఆగనుంది. భాద్రపద మాసం సైతం శూన్య మాసం కావడంతో సెప్టెంబర్ 4నుంచి శుభకార్యాలు తలపెట్టే అవకాశం లేదు. ఈ ఏడాది చివర డిసెంబర్లో మార్గశిరమాసం కావడంతో పెళ్లిళ్లకు అనుకూలంగా ఉన్నా బలమైన ముహుర్తాలు లేవని చెబుతున్నారు. పెళ్లిళ్లకు మంచి ముహూర్తాలు ఉండటంతో కల్యాణ మండపాలకు డిమాండ్ పెరిగింది. అలాగే షామియానాలు, వంటవాళ్లకు డిమాండ్ ఏర్పడింది. క్యాటరింగ్ పరిశ్రమ కూడా

-మిగతా 2లో


## వ్యవసాయానికే అధిక ప్రాధాన్యం

**జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మంత్రి డా.నారాయణ**

3లో








# బాలికల గురుకుల పాఠశాల తనిఖీ

### రికార్డుల పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని దర్గామిట్ట వద్ద గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠ శాలను శనివారం జిల్లా కలెక్టర్ ఆనంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న భోజనం మెనూ వివరాలు, వసతి సౌకర్యాలను హెచ్ఎం విజయలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టిక, పలు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం స్టోర్‌రూమ్, విద్యార్థుల నివాస గదులు, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. ఆరో తరగతి, పదోతరగతి గదిలో విద్యార్థులతో మమేకమైన కలెక్టర్, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రోజువారి సిలబస్‌తో పాటు విద్యార్థులకు కనీస విషయ పరిజ్ఞానం ఉండేలా ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. టైం టేబుల్ ప్రకారం తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. వసతి గృహానికి అవసరమైన చిన్నచిన్న రిపేర్లను స్కూల్ మెయింటినెన్స్ ఫండ్ ద్వారా చేపట్టాలని హెచ్ఎంకు సూచించారు. కలెక్టర్ వెంట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పరిమళ, ఉపాధ్యాయులు ఉన్నారు.

# అక్రమ మసీదు కట్టడాన్ని వెంటనే నిలిపివేయాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయ రెడ్డి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ.. కొత్తూరు, 31వ డివిజన్ రామకోటయ్య నగర్ సుజాతమ్మ పౌల్ట్రీ కాంప్లెక్స్‌లో నిర్మిస్తున్న అక్రమ మసీదు కట్టడాన్ని వెంటనే నిలిపివేయాలని ఆంజనేయరెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల కోసం కేటాయించిన సుమారు 120 అంకణాల 10 కోట్లు విలువ చేసే భూమిని ఆక్రమించి కట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సొంత భూమి లేదా ఎవరైనా భూమిని దానం చేస్తే మసీదు కట్టుకోవచ్చని, మసీదు కట్టడానికి తాము వ్యతిరేకం కాదన్నారు. దీని గురించి కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశామని, కలెక్టర్ కూడా అక్రమ మసీదు కట్టడానికి వీలు లేదని చెప్పారన్నారు. అనంతరం వైసీపీ రోజురోజుకీ బురదలో కురుకుపోతుందని, ఇక భవిష్యత్తులో ఆ పార్టీ మనుగడ సాగించవలేదని, మాజీ మంత్రి రోజా కూడా త్వరలో పార్టీ మారబోతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తూ.. జన్మభూమి కమిటీల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేయవద్దని విన్నవించారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ.. నిన్న జరిగిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటన చాలా విజయవంతంగా జరిగిందని, ప్రజలనుంచి, పార్టీల నుంచి వచ్చిన అర్జీలను తీసుకొని త్వరిత గతిన పరిష్కరిస్తానని, ఆయన హామీ ఇచ్చారన్నారు. అలాగానే నెల్లూరులో కూడా ఈఎస్ఐ హాస్పిటల్‌ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యరబోలు రాజేష్, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరి కుమార్ గౌడ్, బీజేవైఎం తిరుపతి జిల్లా ఇన్చార్జ్ లెక్కల రాజశేఖర్ రెడ్డి, స్టేట్ లీగల్ సెల్ మెంబర్ దాసరి రాజేంద్రప్రసాద్, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేయండి

### పలు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ కృష్ణకాంత్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంతోపాటు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లను ఎస్పీ కృష్ణకాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దర్గామిట్ట, వేదాయపాలెం, వెంకటాచలసత్రం, మనుబోలు, కేపీ పోర్టు, ముత్తుకూరు పోలీసు స్టేషన్‌లను సందర్శించారు. పోలీసు స్టేషన్ పరిసరాలను, పోలీసు స్టేషన్స్ మ్యాప్, చార్ట్‌లను, స్టేషన్స్ పరిధిలో ఉన్న హైవే, నేర, శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పచ్చదనం పెంచాలని, పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది యొక్క యోగ క్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు ఉన్నాయా.. అని వారి యొక్క గ్రీవెన్స్‌ను అడిగి, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలను నడిపే పోలీస్ సిబ్బంది, అధికారులు తప్పక హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని, బైకును కండిషన్ లో ఉంచుకోవాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు.

శిథిలావస్థలో ఉన్న వాహనాలను కోర్టు అనుమతితో వేలం వేయాలన్నారు. దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హైవేపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, సదరు కేసులలో తగిన సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంలో డీఎస్పీలు శ్రీనివాస రెడ్డి, శ్రీనివాసరావు, సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** క్విట్ కార్పోరేట్ నినాదంతో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుతో దేశంలోని 500 రైతు సంఘాలు వివిధ ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు ఆనాడు స్వాతంత్ర పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో శుక్రవారం ఆత్మకూరులో క్విట్ కార్పోరేట్ నినాదంతో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అందులో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని మునిసిపల్ బస్టాండ్ ఆవరణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వ్యవసాయ రంగంలో కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసనను చేపట్టడం జరిగింది భారతదేశంలో రూ.65 లక్షల కోట్ల లావాదేవీలు వ్యవసాయ రంగంలో ఆహార రంగంలో జరుగుతున్నాయని ఇవన్నీ ప్రైవేట్ శక్తులకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుటిల ప్రయత్నం చేస్తున్నదని అందులో భాగంగానే ఎరువులకు ఇచ్చే సబ్సిడీ తగ్గించడం పురుగుమందులు ప్రైవేట్ శక్తులకు అప్పగించడం, పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించకపోవడం రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం బలవంతంగా రైతుల నెత్తిన ప్రైవేటు శక్తుల దోపిడీని పురమాయించినట్లే ఇప్పటివరకు దేశంలోని వివిధ ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను ప్రైవేటీకరణ పేరుతో అదానీ, అంబానీ లాంటి వారికి అప్పగించడం మనం చూస్తున్నామన్నారు. అతి పెద్ద ఆదాయ వనరుగా ఉన్న వ్యవసాయ రంగాన్ని కూడా వీరికి అప్పగించేందుకు జరుగుతున్న ఈ ప్రయత్నం భారత ప్రజానీకానికి వారి మనుగడకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ వ్యవసాయ రంగ కార్పొరేటీకరణను వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘం మహిళా సంఘం వివిధ కార్మిక సంఘాల నాయకులు కోరారు.

## పెళ్లి కల వచ్చిందోచ్ !

(మొదటి పేజీ తరువాయి)

ఊపందుకుంది. ఈ నెలలో బలమైన, తక్కువ ముహూర్తాలు మాత్రమే ఉండటంతో ఇప్పటికే కల్యాణ మండపాలు బుకింగ్లు పూర్తి చేసుకున్నట్లు మండపాల నిర్వాహకులు చెబుతున్నారు. పెళ్లిళ్ల నిర్వాహకులైతే గత నెల నుంచే వీడియోగ్రాఫర్లు, ఫొటోగ్రాఫర్లు, పురోహితులను మాట్లాడుకుని ఇప్పటికే సిద్ధం చేసుకున్నారు. శుభకార్యాల కారణంగా వ్యాపారాలు జోరందుకున్నాయి. వస్త్రాలు, బంగారు ఆభరణాల కొనుగోళ్లతో దుకాణాలు సందడిగా మారాయి. ప్రీవెడ్డింగ్ షూట్‌లకు కూడా డిమాండ్ పెరిగింది. సరైన ముహూర్తాలు లేక గత నాలుగు నెలలుగా పనులు లేక డీలాపడిన పురోహితులు, క్యాటరింగ్, షామియానాలు, కల్యాణమండపాల వారితో పాటు ఫొటో స్టూడియోల వారికి ఇప్పుడు చేతినిండా పని దొరుకుతోంది.

## స్వాతంత్ర్య వేడుకలకు నిధులు పెంచడంపై హర్షం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య వేడుకలకు నిధులు పెంచడంపై టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి శనివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 34 ఏళ్ల తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వాతంత్ర్య వేడుకల కోసం పంచాయతీలకు నిధులు పెంచడం అభినందనీయమన్నారు. గతంలో మైనర్ పంచాయతీలకు రూ.100లు, మేజర్ పంచాయతీలకు రూ.250లు మా త్రమే ప్రభుత్వం ఇచ్చేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మైనర్ పంచాయతీలకు రూ.10 వేలు, మేజర్ పం చాయతీలకు రూ.25 వేలు ఇవ్వడం హర్షణీయమన్నారు.

## వసతిగృహాలను మూసివేయడం దారుణం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలో బీసీ, ఎస్సీ వసతిగృహాలను మూసివేయడం దారుణమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం బాలికల వసతి గృహాన్ని సైతం మూసివేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారన్నారు. ఉదయగిరి పట్టణంలో డిగ్రీ, జూనియర్ కళాశాలలతోపాటు వ్యవసాయ కళాశాలలున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిరోజు విద్యార్థులు కళాశాలలకు వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడడంతోపాటు పలువురు విద్యకు దూరమవుతున్నారన్నారు. వారిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా అధికారులు స్పందించి వసతి గృహాలను తిరిగి పునః ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అరుణాచలంకు ప్రత్యేక బస్సు సర్వీసు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఈనెల 19న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షణకు ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి 18వ తేదీన ఉదయం 8 గంటలకు ప్రత్యేకంగా సూపర్ లగ్జరీ బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రానుపోను ఒక్కో వ్యక్తికి రూ.1650లు చార్జీ ఉంటుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్ రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ సర్వీసు ఉదయగిరి, దుత్తలూరు, వింజమూరు, ఆత్మకూరు మీదుగా కాణిపాకం, సిరిపురం గోల్డెన్ టెంపుల్ చూపించుకొని అనంతరం అరుణాచలంకు వెళ్తుందన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నష్ట పరిహారం కోసం ధర్నాకు రండి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** నష్ట పరిహారం కోసం ఏపీ జెన్కో ప్రాజెక్టు వద్ద ఈనెల 12న జరిగే ధర్నా కార్యక్రమానికి నష్టపోయిన రైతాంగం తో పాటు వ్యవసాయ కూలీలు తప్పనిసరిగా హాజరై పోరాటం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మూడు పంచాయతీల్లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ధర్నా యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. పార్టీ నాయకులు గోగుల శ్రీనివాసులు, అంకయ్య, స్థానిక పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎకరాకు మూడు లక్షల రూపాయలు రైతుకు, వ్యవసాయ కూలీలకు 25 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# వ్యవసాయానికే అధిక ప్రాధాన్యం : మంత్రి నారాయణ

- పంటల విషయంలో ప్రత్యేక దృష్టి పెడతాం
- ప్రజలకు సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యం
- సోమశిల వద్ద పనులు పూర్తి చేస్తాం
- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మంత్రి డా.నారాయణ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**
నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర పుర పాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ముందుగా జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మంత్రి నారాయణకి పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్రంలో 62 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్నారు. ప్రధానంగా ప్రభుత్వం వ్యవసాయానికే అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా విత్తనాలు, ఎరువులు కొరత రాకుండా చూస్తామని



చెప్పారు. పంటల విషయంలో ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. మండల స్థాయిలో జిల్లా అధికారులు పర్యటించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే ఆయకట్టు స్థిరీకరణ విషయంపై చర్యలు చేపడుతున్నామన్నారు. కాలువల పూడికలు తీయాలని అధికారులను అదేశించామని చెప్పారు. త్వరలోనే సోమశిల వద్ద పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

శనివారం జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో పరిపాలన బాగాలేదని అందుకే అధికారంలో మార్పు వచ్చిందని మంత్రి ఆనం అన్నారు. సోమశిల హై లెవెల్ కెనాల్ మొదలు పెట్టింది తానేనని ఈ పనులు ఎందుకు ఆగిపోయాయో అందరికీ తెలుసన్నారు. గత ప్రభుత్వం తప్పిదం వల్ల సాగునీటి పనులు ఎక్కడా జరగలేదన్నారు. తాను పార్టీ మారడం వల్ల నేను అక్కడ కూర్చోకుండా ఇక్కడ కూర్చున్నానన్నారు. వెంకటగిరి నియోజకవర్గం లోని ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులు గత ప్రభుత్వం ఆపేసిందని 200 కోట్లతో పూర్తి కావలసిన పనులు నేడు 500 కోట్లపైన ఖర్చు అవుతుందన్నారు. రివర్స్ టెండరింగ్ వల్ల ప్రాజెక్ట్ పనులు ఆగిపోయి వాటి నిర్మాణ వ్యయం రెండింతలు పెరిగిందన్నారు. జిల్లా పరిషత్ సమావేశంలో అందరూ సమానమేనని అధికారులంతా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. జిల్లాలో 80 శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని గత ప్రభుత్వం సోమశిల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని మేము అధికారంలోకి వచ్చిన నెల రోజులలోనే ఇరిగేషన్ మంత్రితో కలిసి సోమశిల ప్రాజెక్టును సందర్శించి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నామన్నారు. వాలంటీర్లు లేకుండానే మొదటి నెలలో పెంచిన పెన్షన్లను ఒక్కరోజులోనే పంచామని రెండవ నెలలో కూడా మొదటి రోజే 98శాతం పెంచామన్నారు. ఉచిత ఇసుకపై వచ్చే ఆదాయం స్థానిక సంస్థల కోసం ఇచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సోమశిల కండలేరు జలాశయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాబోయే ఐఏబి సమావేశం లోపల సోమశిల జలాశయంలో నీరు ఏ విధంగా వాడుతున్నారనే దానిపై స్పష్టత ఉండాలి అన్నారు. ఏ రైతు నీరు లేకపోవడం వల్ల పంట పండ లేదని అనకూడదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీలతో కలిసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటామని, జిల్లాను అభివృద్ధిలో నడిపించుకుంటామన్నారు. నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశంలో పలు అంశాలపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గళమెత్తారు. పలు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మతో పాటు మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, కలెక్టర్ ఆనంద్‌ను ఆయన కోరారు. రైతులకు జీలుగ విత్తనాల కొరత లేకుండా చూడాలన్నారు. ఉద్యాన శాఖ పరిధిలో వివిధ పథకాల కోసం జిల్లాలో ఖర్చు చేసిన మొత్తం గత టీడీపీ ప్రభుత్వంతో పోలిస్తే వైసీపీ ప్రభుత్వంలో భారీగా తగ్గిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యాన పంటల సాగు పెరుగుతున్న నేపథ్యంలో తదనుగుణంగా పథకాలు అమలు చేయాలని సూచించారు. మనుబోలు మండలం అక్కంపేటలో ఇటీవల క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా ఇరిగేషన్ పనుల్లో తాను గుర్తించిన అక్రమాలను సభ దృష్టికి తెచ్చారు. సుమారు రూ.1.50 కోట్ల నిధులతో నాలుగు పనులు చేసినట్టు బిల్లులు పెట్టారని, తీరా పరిశీలిస్తే ఒక్క తట్ట మట్టి తీయలేదన్నారు. కంప చెట్టు కొట్టలేదన్నారు. రైతులు సొంత నిధులతో చేసుకున్న పనులకు కూడా బిల్లులు చేసుకున్నారని అన్నారు. మంత్రులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కలెక్టర్ వాటిని ఒక్కసారి పరిశీలించాలన్నారు. సీఈ రిజెక్ట్ చేసిన రూ.18.70 కోట్ల విలువైన ఓ అండ్ ఎం పనులను ఎస్ఈ ఎలా ఆమోదిస్తారని ప్రశ్నించారు. రెండేళ్ల మెయింటినెన్స్ పీరియడ్‌ను ఆర్నెళ్లకు తగ్గించడంలో ఆంతర్యమేమిటని అధికారులను నిలదీశారు. గత ఏడాది రెండో పంట సందర్భంగా 30 టీఎంసీల జలాలు వృథా అయిన అంశం సైతం సమావేశంలో ప్రస్తావించారు. లస్కర్లకు 20 నెలలకు పైగా జీతం ఇవ్వకపోవడం, కాలువల్లో తట్ట మట్టి ఎత్తకుండానే బిల్లులు చేసుకోవడంతోనే నీటి వృథా జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. డేగపూడి - బండేపల్లి బ్రాంచ్ కెనాల్ పనుల్లో జాప్యం జరిగిందని, వెంటనే రీటెండర్ పిలిచి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మనుబోలు మండలం అక్కంపేటలో జగనన్న కాలనీ పేరిట దళితుల భూముల రికార్డులను మార్చి ప్రభుత్వం నుంచి కొందరు పెద్దమనుషులు రూ.93.50 లక్షలు డ్రా చేసిన వ్యవహారంపై కలెక్టర్ ప్రత్యేక విచారణ జరిపించాలన్నారు. హౌసింగ్ శాఖలో ఆప్షన్ 3 కేటగిరిలో పేదలకు ఇళ్లు కట్టకుండానే నగదు, మెటరీయల్ డ్రా చేసి కోట్లాది రూపాయలు స్వాహా చేసిన అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి సమగ్ర విచారణ జరపాలన్నారు. వరిగొండలో గిరిజనుల కోసం కట్టిన ఇళ్ల గోడలు కాలితో తంతే పడిపోయేంత నాసిరకంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దేవాదాయ శాఖ భూముల లీజుల్లో భారీ వ్యత్యాసంపైనా సభలో ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాపరిషత్ సమావేశంలో రైతు సమస్యలపై కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాళ్లపాడు రిజర్వాయర్ కెపాసిటీ 1.5 టీఎంసీలు కాగా, పూడికవల్ల 1 టీఎంసీ నీరు మాత్రమే నిల్వకు అవకాశం ఉందని, అందులో అర టీఎంసీ నీరు త్రాగునీటికి సరిపోతుందని, మిగిలిన అర టిఎంసీ నీళ్లతోనే 16 వేల ఎకరాలు తేవాలని, సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గొట్టిపాటి కొండపనాయుడు ఛానల్ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడం వల్ల సోమశిల నుంచి రాళ్లపాడుకు నీరు సక్రమంగా అందడం లేదన్నారు. కాంట్రాక్టర్ కేవలం మట్టి పనులు మాత్రమే చేసి వదిలేశారన్నారు. కెనాల్ పనులు త్వరగా పూర్తిచేసి రాళ్లపాడు ఆయకట్టుదారులను కాపాడాలన్నారు. గతంలో రెండుసార్లు వరదలకు రాళ్లపాడు రిజర్వాయర్ కట్ట తెగిందని, కనీసం స్టాప్ లాక్ లు కూడా లేవని, ఈసారి వరదలు వస్తే, గేట్లు పనిచేస్తాయో లేదా అన్న అనుమానాలు ఉన్నాయన్నారు. వెంటనే స్టాప్ లాక్ లు ఏర్పాటు చేయాలన్నారు. మోపాడు చెరువుకు తలుపులు సక్రమంగా లేక నీరంతా వృధాగా పోతుందని, అధికారులను అడిగితే కనీసం మెయింటెనెన్స్ నిధులు కూడా లేవని చెబుతున్నారన్నారు. వర్షాలు కురిసి, నీరు చేరే లోపు చెరువు తలుపులు బిగించాలని కోరారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రస్తావించిన అంశాలపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందిస్తూ రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కావలి



ఎమ్మెల్యే దగుమాటి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ దగదర్తి బోగోలు మండలాలలో విత్తన కొరతను తీర్చాలన్నారు. సోమశిల జలాల కేటాయింపులో జలదంకి, కావలి, బోగోలు, దగదర్తి మండలాలను నీటి కేటాయింపులు పెంచాలన్నారు. నీటి కేటాయింపుల విషయంలో డెల్టా నాన్ డెల్టాపై రీ సర్వే చేపట్టాలన్నారు. నాటి పొలాలు నేటి నివాసయోగ్యమైన ప్రాంతాలపై చర్చ జరగాలన్నారు. కావలి కాలువ పూడికతీత తీసి ఐదు సంవత్సరాలయిందని తెలిపారు. తక్షణమే కావలి కాలువలో పూడికతీతలు చేపట్టాలని, చిట్టచివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలన్నారు. కొబ్బరి చెట్ల పెంపకంలో రైతులకు అవగాహన కలిగించాలన్నారు. హార్టికల్చర్ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా : ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు (జడ్పీ), మేజర్‌న్యూస్ :** జిల్లా అభివృద్ధే తొలి ప్రాధాన్యతగా పనిచేస్తామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ఆనం అరుణమ్మ దంపతులు శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు. అనంతరం ప్రారంభమైన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం కొలువు తీరాక జరిగిన తొలి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు హాజరైన ఈ సమావేశం జిల్లా అభివృద్ధి పథంలో పయనించేందుకు ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. అలాగే పార్లమెంట్ సభ్యుడిగా నెల్లూరు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. ఎలాంటి సహకారం కావాలన్నా చేసేందుకు తాను ముందుంటానని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కరించుకోదగిన సమస్యలకు ఇక్కడే పరిష్కారం చూపుతామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఒకవేళ ఆ విషయం రాష్ట్రస్థాయిలో లేదా కేంద్రస్థాయిలో పరిష్కరించాల్సి వస్తే తప్పకుండా ఎంపీగా తాను, జిల్లా మంత్రులుగా నారాయణ, ఆనం సహాయ సహకారాలు ఉంటాయన్నారు. జిల్లాకు సంబంధించి కేంద్రస్థాయిలో పరిష్కారం కాగల సమస్యలేవైన తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిలతోపాటు కలెక్టర్ ఆనంద్, శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వివిధ శాఖల ముఖ్య అధికారులు హాజరయ్యారు.

# రైతు బాగోగులను పట్టించుకోండి : ఎమ్మెల్యే కావ్య విజ్ఞప్తి

**కావలి, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం శనివారం నెల్లూరులో జరిగిన సమావేశానికి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. శాసనసభ్యులు కావ్య మాట్లాడుతూ.. వ్యవసాయ సీజన్ ప్రారంభంలోని రైతులకు అవసరమైన విత్తనాలు సకాలంలో అందించి రైతుల సమస్యలను బాగోగులను పట్టించుకోవాలని తెలిపారు. కావలి నియోజక వర్గంలోని దగదర్తి, బోగోలు మండలాల్లో విత్తనాల కొరత అధికంగా ఉందని ఈ కొరతను లేకుండా చూడాలని కోరారు. సోమశిల జలాల కేటాయింపులు జలదంకి, కావలి, బోగోలు, దగదర్తి మండలాలకు నీటి కేటాయింపులను పెంచి రైతులను ఆదుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో కాలువల పూడిక గత ఐదు సంవత్సర కాలంలో చేపట్టలేదని వెంటనే పని చేపట్టి సాగునీరు రైతులకు అందేలా చూడాలని నీటి కేటాయింపుల విషయంలో కొంత అన్యాయం జరుగుతుందని, అందుకే డెల్టా నాన్ డెల్టాపై రీ సర్వే చేపట్టాలని తెలిపారు. నాటి పొలాలు నేడు నివాసి యోగమైన ప్రాంతాలుగా మారిపోయాయని అన్నారు. కొబ్బరి చెట్ల పెంపకంలో రైతులకు అవగాహన కల్పించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, దీనిపై హార్టికల్చర్ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. గోదావరి జిల్లాలో ఉన్న రైతులు ఎక్కువగా ఆదాయం



వనరులు కొబ్బరి పంటని వారు తెలిపారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై కలసికట్టుగా పోరాటం



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** ఏపీటీఎఫ్ (ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్)ఓక్ జూబ్లీ వేడుకలలో ఏపీ ఎన్జీజీఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు, జిల్లా జేఏసీ చైర్మన్ కామ్రేడ్ మన్నేపల్లి పెంచలరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఏ రాష్ట్ర ప్రభుత్వంలో లేని విధంగా 11వ పిఆర్సీని రివర్స్ పిఆర్సిగా చేసిన ఘనత గత ప్రభుత్వానిదేనని, కనీసం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన జిపిఎఫ్, ఏపీజిఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలను సంవత్సరాల తరబడి గత ప్రభుత్వం బాకీ పెట్టినదని, గత ప్రభుత్వం 117 ఉత్తర్వులు ద్వారా విద్యా వ్యవస్థను నాశనం చేసిందని, సిపియస్ రద్దు హామీని మరచిపోయిందని, జీపీయస్‌ను బలవంతంగా ఉద్యోగులపై రుద్దిందని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కలసికట్టుగా ఉండి మనకు రావలసిన రాయతీలు అన్నింటినీ సాధించుకునే దిశగా సంఘాలు ముందుకెళ్లాలని, అదేవిధంగా గతంలో ఏపీ జేఏసీ ఎటువంటి ఉద్యమాలకు పిలుపునిచ్చినా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అన్నింటిలో వారు సహకారం అందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, సిటీ అధ్యక్షులు చిలక రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# గర్భవతులు రక్తహీనతను అధికమించాలి : డాక్టర్ మాలినీదేవి

**కావలి, మేజన్‌న్యూస్ :** ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద వెంగళరావు నగర్ పిహెచ్సి, రామ్ సెంటర్ ఇషోదయ జవహర్ భారతి సంయుక్తం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మాలినీ దేవి మాట్లాడుతూ.. గర్భవతులు బాలింతలు రక్తహీనతను అధిగమించాలని పౌష్టిక ఆహారం తీసుకోవాలని క్రమం తప్పకుండా వైద్యులు సలహా మేరకు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, మాతృ శిశు మరణాలను నివారించవచ్చని అలాగే గర్భవతులు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని ఆమె కోరారు. బాలు వివాహాలు నివారించాలని తెలిపారు. అనంతరం డాక్టర్ రామ్ సెంటర్ విశ్వదయ వారు ఐరన్ మరియు పోలిక్ క్యాల్షియం, విటమిన్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య డాక్టర్ చైర్మన్ మనోహర్ రెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త



మాలకొండ రెడ్డి, సిఓ ప్రసాద్, సూపర్వైజర్ సుగుణమ్మ, ఏఎన్ఎంలు ఆశావర్కర్లు, బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్‌లో ముగిసిన రిఫ్రెషర్ ట్రైనింగ్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులకు రిఫ్రెషర్ ట్రైనింగ్ నిమిత్తం 8, 9, 10వ తేదీల్లో సమావేశం నిర్వహించడం జరిగినది గ్రామపంచాయతీ పరిపాలన అభివృద్ధి జీపీడీపీ, నీటి రక్షిత మంచినీటి నిర్వహణ వీధి విద్యుత్ దీపాలు, అభివృద్ధిపై మూడు రోజులు శిక్షణ తరగతులు నిర్వహించబడినవి. ఇందులో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత నెల్లూరు డీఎల్‌డీఓ వసుమతి, నెల్లూరు ఇన్‌చార్జ్ ఎంపీడీవో శైలేంద్ర కుమార్ పెంచల శ్యామ్ విస్తరణ అధికారి ట్రైనర్లుగా చిరంజీవి శివ కుమార్ షరీఫ్ పాల్గొన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అన్ని విషయాలు పంచాయతీకి సంబంధించి సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అన్ని గ్రామాల సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలవాలని మొక్కు తీర్చుకున్న ఆసిఫ్ బాషా



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కొటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మూడోసారి గెలుపొందాలని అల్లాను ప్రార్థించడం జరిగిందని నెల్లూరు రూరల్ టీడీపీ సీనియర్ నాయకులు ఆసిఫ్ బాషా తెలిపారు. ఈ క్రమంలో ఆసిఫ్ బాషా మొక్కుకున్న హజరత్ అజ్మీర్ షరీఫ్ ఖాజాగరీబ్ నవాజ్ దర్గాలో 1,50,000 పెట్టి చెద్దర్నీ సమర్పించడం జరిగింది ఆ ముక్కుని తీర్చుకున్నామన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మంత్రి అవుతారని ఆయన ఆశాభోవం వ్యక్తం చేశారు. మరో సీనియర్ నాయకుడు సంషుద్దీన్, మజీద్ జావిద్, జిలాని, ఖాదర్ బాషా, సంధాని, కాశీఫ్ సయ్యద్, షుగర్ సయ్యద్ బాబా, చాంద్ బాషా, షాహిద్, సూరి, మస్తాన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శాంతినగరం, నరసాపురంలలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాల్లో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి పట్టణ ప్రధానకార్యదర్శి పల్లవోలు జయాకర్‌లు పాల్గొన్నారు. దాత చింతగుంట గోపాల్‌రెడ్డి విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పలకలు తదితరాలను స్వంత నిధులతో సమకూర్చగా టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులను వారు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అల్లంపాటి వెంకటేశ్వర్లురెడ్డి, వెంకటరెడ్డి, తగుతోటి ప్రసాద్, లింగంగుంట ప్రసాద్, మొలబంటి నరేంద్ర, ఓబుల వెంకయ్య, మేకల శేఖర్, సోమా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అదానీ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదానీ ఫౌండేషన్ 28వ అదానీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పోర్ట్‌లో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. యువకులు, మహిళలు, పిల్లలతో సహా 300 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు పరిధిలోని పరిధిలోని 19 మత్స్యకారుల సంఘాలు తోపాటు పోర్ట్ పరిధిలోని 32 గ్రామాల్లో అదానీ ఫౌండేషన్ పనిచేస్తోంది. అదానీ ఫౌండేషన్ కమ్యూనిటీ ప్రభుత్వ భాగస్వామ్యంతో పనిచేస్తుంది. ప్రభుత్వం పాఠశాలలు, ముత్తుకూరు, కృష్ణపట్నం, ఉన్నత పాఠశాలలో విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, తాగునీరు, గ్రామ పరిశుభ్రత, మహిళా సాధికారత, కమ్యూనిటీ ప్లాంటేషన్ అభివృద్ధిలో కీలకమైన అంశాలు, ఇందులో అదానీ ఫౌండేషన్ సీఎస్ఆర్ ప్రాజెక్టులను అమలు చేస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జీజే రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజనరీ బిజినెస్ లీడర్ గౌతమ్ భాయ్, అదానీ ఫౌండేషన్ చైర్‌పర్సన్ డా. ప్రీతి జి అదానీ నేతృత్వంలో తాము కృష్ణపట్నం సైట్‌లో భాగస్వామ్య కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను అమలు చేస్తున్నామని అన్నారు. విద్య, ఆరోగ్యం, గ్రామ పరిశుభ్రత, మహిళా సాధికారత, సహజ వ్యవసాయం, కమ్యూనిటీ ప్లాంటేషన్ మరియు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ పరిసర గ్రామాలలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఓఓ రాజన్ బాబు, ఆదాని ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్, గణేష్ శర్మ, జి.వేణుగోపాల్, ముత్యం జయరామ్ వెంకటేష్ భాస్కరన్ రమేష్ బాబు, జె.శ్రీనివాసులు, సిరియాల సత్యనారాయణ, సరళ ఉమా ఫౌండేషన్ ప్రతినిధులు, పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మెరుగ్గా పనిచేసే ప్రభుత్వ పాఠశాలన్నీ కలిసికట్టుగా కాపాడుకుందామని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని పుర మందిరంలో ఏపీటీఎఫ్ ఓక్ జూబ్లీ అండ్ విద్యా వైజ్ఞానిక జిల్లా మహాసభలలో జిల్లా ఏపీటీఎఫ్ జిల్లాఅధ్యక్షులు ఏ సురేందర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో జరిగిన లోపాలను సరిచేసుకుంటూ విద్యారంగాన్ని ఎప్పటికప్పుడు కాపాడు కుంటూ రావాలని, ఈ విషయంలో ఏపీటీఎఫ్‌తో కలిసి కృషి చేస్తానని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలన్ని విద్యార్థుల నమోదుకు కృషి చేయాలని పంచాయతీకి ఒక పాఠశాలను ఏర్పాటు చేసి గుణాత్మక విద్యను అందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలన్ని కాపాడుకోవాలని అన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎస్ విజయభాస్కర్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యార్థులు హింస ప్రవృత్తి, విపరీత ధోరణి పెరగకుండా తల్లిదండ్రులు, సమాజం కృషి చేయాలని, టెక్నాలజీని మంచికి మాత్రమే వాడుకునేలా చూడాలని అన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి మాట్లాడుతూ.. సిపిఎస్ రద్దు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులు సర్వీస్ రూల్స్ ప్రకటించి బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో ఏపిటిఎఫ్ ఉద్యమాల ద్వారా అనేక సౌలభ్యాలను సాధించుకోవడం జరిగిందన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా పేదలకు పేద విద్యార్థులకు సాంబశివా చారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న చైర్మన్ కంచి పరమేశ్వర్ రెడ్డికి ఈ సందర్భంగా పౌర ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీఎఫ్ రాష్ట్ర జిల్లా బాధ్యతలు రియాజ, పిచ్చి బాబు, కృష్ణారెడ్డి, జుల్ఫికర్ అలీ, శివ కోటారెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సుధాకర్, రావు, జంగల్ రాయుడు, బాలత్రిపుర సుందరి తదితర ఏపీటీఎఫ్ బాధ్యతలు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు యువత ప్రవర్తన పైనే ఆధారపడి ఉంది

**▶ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.విజయభాస్కరరావు**



**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** మత్తు పదార్థాలకు బలి కాకుండా యువత జాగ్రత్త పడాలని, దేశ భవిష్యత్తు అంతా యువత మీదేఆధారపడి ఉన్నందున, సామాజిక దృక్పథంతో, అవగాహనతో యువత నడుచుకోవాలని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య విజయ భాస్కరరావు విద్యార్థినులకు ఉద్బోధించారు. శనివారం నెల్లూరులోని దొడ్ల కౌసల్యమ్మ (డీకే) ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల వినియోగంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలోముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన, మత్తు పదార్థ రహిత భారతదేశాన్ని నిర్మిస్తామని విద్యార్థినులు, సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. నెల్లూరు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, నాషా ముక్త భారత అభియాన్ (ఎన్ఎంబీఏ) జిల్లా మెంబర్ సెక్రెటరీ వెంకటయ్య మాట్లాడుతూ.. 'వికసిత్ భారత్ కా మంత్ర, భారత్ హెూ నాషే సే స్వతంత్ర' అన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్తుపదార్థాలవినియోగంపై నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థినులు అవగాహన పెంచుకొని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమములో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్ బోర్డ్ నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐఓ) డా. ఏ శ్రీనివాసులు ప్రసంగిస్తూ కళాశాలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో (ఎన్ఎస్ఎస్) విశ్వవిద్యాలయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయ్ శంకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కరుణ కుమారి, ప్రసన్న, భారతిలతో బాటు లెక్చరర్లు రవీంద్రనాథ్, రమణారెడ్డి, వెంకట్రావు, శ్రీధర్, పూర్ణ చంద్రకుమారి, కృష్ణ తులసి, సుధారాణి, శివయ్య, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సాగరం ఎంపీడీఓ చిత్తూరుకు బదిలీ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తూ వచ్చిన తాజ్ మష్రూర్ చిత్తూరుకు బదిలీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలాల వారీగా ఎంపీడీవోల బదిలీ జరిగింది. భాగంగా ప్రస్తుత ఎంపీడీవో అనంతసాగరంకు వచ్చారు. అనంతసాగరంలో ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న ఏ.మధుసూదన్‌రావు చిత్తూరుకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం వారిని మరల యధావిధిగా గతంలో వారు పనిచేసిన మండలాలకు వెళ్లేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నేపథ్యంలో ఎంపీడీఓ తాజ్‌మష్రూరును సిబ్బంది ఘనంగా సత్కరించారు.

# మృతుని కుటుంబానికి యువత ఆర్థిక సాయం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు గ్రామానికి చెందిన కొరివి నరసయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద అయినా మృతుడి కుటుంబానికి గ్రామ యువత భూ ఖర్చుల నిమిత్తం 17వేల రూపాయలు అందజేసి దాతృత్వం చాటారు. మృతుడి దహనానికి ఆర్థిక ఇబ్బంది ఎదురుకాగా కత్తి చిన్నయ్య, కత్తి పెంచలయ్య ఎస్ మల్లేష్, ఉదయగిరి నరసింహులు, మల్లెం కొండయ్య, ఈశ్వరయ్య, కత్తి సురేష్, రాయుడు ముందుకు వచ్చి గ్రామ పెద్దల సమక్షంలో కుటుంబానికి మేమున్నామంటూ ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటారు. మానవ సంబంధాలు కనుమరుగవుతున్న వేళ ఈ తరహా సహకారం పట్ల గ్రామస్తులు వారిని అభినందించారు.

# మర్రిపాడులో యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మర్రిపాడు యూటీఎఫ్ భవన్ నందు జెండావిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు. యుటిఎఫ్ జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఎస్కే నాయబ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల హక్కుల సాధన ధ్యేయంగా యూటీఎఫ్ పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే.సుధాకర్, యూటీఎఫ్ నాయకులు పి.గురుస్వామి, కే.బాల గురవయ్య, ఎన్.వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు సుధాకర్, మహమ్మద్ గౌస్, భవన నిర్మాణ కార్యదర్శి డి.జాన్సన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు సీఐగా గంగాధరరావు బాధ్యతలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో నూతన సీఐగా జి.గంగాధరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ వేణును బదిలీచేసిన ప్రభుత్వం గంగాధరరావును నియమించగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. వేదమంత్రాలు, భాజాభజంత్రీలమధ్య గంగాధరరావు సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎస్ఐలు బి.ముత్యాలరావు, విశ్వనాధరెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, సిబ్బంది ఘన స్వాగతం పలికి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందించారు.

# ఆత్మకూరు మండలంలో పాఠశాలల చైర్మన్లు వీరే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ, మండలంలోని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక, గురుకుల పాఠశాలల మేనేజ్‌మెంట్ కమిటీలకు ఎన్నికలు గురువారం నిర్వహించగా అందరూ చైర్మెన్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మండల విద్యాశాఖాధికారిణి తెలిపారు. అందరూ కూటిమి బలపరిచినవారే ఎన్నికయ్యారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. గండ్లవేడు ప్రాథమిక పాఠశాల చైర్మన్‌గా ఎస్.హజరత్తయ్య, బొటికర్లపాడు పాఠశాల చైర్మెన్‌గా బి.వెంకట రమణమ్మ, పడకండ్ల పాఠశాల చైర్మన్‌గా పి.మహేంద్ర, యర్రబల్లి పాఠశాల చైర్మెన్ ఎం.భాగ్యలక్ష్మి, వెన్నవాడ పాఠశాల చైర్మన్‌గా కె.లావణ్య, ఆరవేడు పాఠశాల చైర్మెన్‌గా పి.మానస, కరటంపాడు మెయిన్ పాఠశాల చైర్మన్‌గా సి.హెచ్.లక్ష్మిదేవి, కరటంపాడు ఎస్సీకాలనీ స్కూల్ చైర్మన్‌గా కె.నాగార్జున, కరటంపాడు ఉర్దుస్కూల్ చైర్మన్‌గా ఎస్‌కె.అస్మా, సాతానుపల్లి స్కూల్ చైర్మన్‌గా జె.కార్తికుమార్, కరటంపాడు జిసికాలనీ స్కూల్ చైర్మన్‌గా వై.సౌజన్య, కరటంపాడు ఉన్నపాఠశాల చైర్మెన్‌గా పి.గౌస్‌ఖాన్, బి.చిరువెళ్ళ ఎస్సీకాలనీ స్కూల్ చైర్మన్‌గా వై.బుజ్జయ్య, బి.చిరువెళ్ళ ప్రాథమికోన్నత పాఠశాల చైర్మన్‌గా ఎస్.కె.ఖాజామొహిద్దీన్, నబ్బీనగరం స్కూల్ చైర్మన్‌గా పి.కవిత, నెల్లూరుపాళెం ఎస్‌సికాలనీ స్కూల్ చైర్మన్‌గా సి.హెచ్.లక్ష్మిదేవి, గొల్లపల్లి స్కూల్ చైర్మన్‌గా పి.కొండలరావు, నారంపేట స్కూల్‌కమిటీ చైర్మన్‌గా అంధ్రా శ్రీను, మహిమలూరులో ఉన్నతపాఠశాల చైర్మన్‌గా అడ్డబాల సుబ్బారావు, మెయిన్ స్కూల్ చైర్మన్‌గా చామనబోయిన శ్రీనివాసులు, ఉర్దుస్కూలు చైర్మన్‌గా మస్తాన్‌షరీఫ్, ఎస్సీ కాలనీ స్కూల్ చైర్మన్‌గా కుంటా పెంచలరావు, బంట్లపల్లి స్కూల్ చైర్మన్‌గా సూరేపల్లి సురేష్, బసవరాజుపాళెం స్కూల్ చైర్మన్‌గా జూగుంట చినకొండయ్య, రామస్వామిపల్లి స్కూల్ చైర్మన్‌గా సానా ఓబుల్‌రెడ్డి, నాగులపాడు స్కూల్ చైర్మన్‌గా రావూరు మాధవి, రావులకొల్లు స్కూల్ చైర్మన్‌గా కండ్లగుంట జ్యోతి, చెర్లోయడవల్లి స్కూల్ చైర్మన్‌గా పి.ప్రసాద్, అశ్వనీపురం ఉర్దుస్కూల్ చైర్మన్‌గా షేక్ హసీనా, నువ్వురుపాడు స్కూల్ చైర్మన్‌గా డి.రాజేశ్వరి, అశ్వనీపురం మెయిన్‌స్కూల్ చైర్మన్‌గా దోమా వెంకటరమణమ్మ, పి.జంగాలపల్లి స్కూల్ చైర్మన్‌గా కె.కొండమ్మ, దేపూరు యుపిస్కూల్ చైర్మన్‌గా కె.భవాని, మురుగుళ్ళ మెయిన్‌స్కూల్ చైర్మన్‌గా జి.భారతి, ఎస్‌సిస్కూల్ చైర్మన్‌గా పి.కామాక్షి, బండారుపల్లి యుపిస్కూల్ చైర్మన్‌గా కె.రాణి, మురుగుళ్ళ ఉన్నతపాఠశాల చైర్మన్‌గా నెల్లూరు కుమార్, కనుపూరుపల్లి స్కూల్ చైర్మన్‌గా ఎం.భాగ్యలక్ష్మి, బట్టేపాడులో ఎస్సీకాలనీ స్కూల్ చైర్మన్‌గా పి.వెంకయ్య, అప్పారావుపాళెంలో ఉన్నతపాఠశాల చైర్మన్‌గా వింజమూరు శ్రీవేణి, ఈస్ట్ ఎస్సీ స్కూల్ చైర్మన్‌గా మమత, మెయిన్‌స్కూల్ చైర్మన్‌గా వింజమూరు ప్రభాకర్, ఎస్టీస్కూల్ చైర్మన్‌గా శ్రీలత, నల్లపురెడ్డిపల్లి స్కూల్ చైర్మన్‌గా హరిలక్ష్మి, ఆత్మకూరుపట్టణంలోని వెస్ట్‌స్కూల్ చైర్మన్‌గా కె.సంపూర్ణ, వెస్ట్‌స్కూల్ చైర్మన్‌గా పావని, అనంతరాయునిఏనిస్కూలుకు రాపూరుసునీత, ఆదిఆంధ్రా స్కూల్ చైర్మన్‌గా ఎల్.గంగమ్మ, యుపి ఉర్దుస్కూల్ చైర్మన్‌గా షేక్ హబీబున్నీసా, ఏసిఎస్‌ఆర్ కాలనీ స్కూల్ చైర్మన్‌గా పెంచలమ్మ, ఎల్‌ఆర్‌పల్లి ఎస్సీకాలనీ స్కూల్ చైర్మన్‌గా రేవతి, వందూరుగుంట స్కూల్‌కు జి.లలిత, నరసాపురం స్కూల్‌కు జి.వెంకటేశ్వర్లు, శాంతినగరం స్కూలుకు ఓ.వెంకయ్య, టి.ముస్తాపురం స్కూలుకు టి.ప్రవీణ, ఎల్‌ఆర్‌పల్లి ఉర్దుస్కూలుకు షకీలా, వెంకట్రావుపల్లి ఎస్టీకాలనీస్కూలుకు ఈగా లలిత, టెక్కె ఉర్దుస్కూలుకు ఎస్‌డి.జీనత్, ఎల్‌ఆర్‌పల్లి మెయిన్‌స్కూలుకు అంకమ్మ, వెంకట్రావుపల్లి మెయిన్ స్కూలుకు ఎం.మల్లిక, వెస్ట్ ఉన్నతపాఠశాలకు ఎస్‌డి యస్థానిబాషా, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు షేక్ జరీనా, పేరారెడ్డిపల్లి మెయిన్‌స్కూలుకు సిద్దవటం శారద, ఎస్టీస్కూలుకు కె.శ్రీనమ్మ, ఉన్నతపాఠశాలకు పోలవరపు రవి, ఎల్‌ఆర్‌పల్లి ఉన్నత పాఠశాలకు షేక్ సుల్తానా, గురుకుల బాలికల పాఠశాల యు.బాలకృష్ణ, వాసిలిమెయిన్ పాఠశాలకు పసుపులేటి పద్మ, ఎస్‌సిపాఠశాలకు మట్టిగుంట ప్రసన్నకుమార్, న్యూనార్త్ పాఠశాల చైర్మన్‌గా ఎం.సంధ్య, ఉన్నతపాఠశాల చైర్మన్‌గా ఎస్.భాగ్యలక్ష్మి, చెర్లోయడవల్లి ఉన్నతపాఠశాల చైర్మన్‌గా పి.వేణుగోపాల్‌రెడ్డిలు ఎన్నికయ్యారు.

# ఆత్మకూరులో యుటిఎఫ్ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయఫెడరేషన్ (యుటిఎఫ్) ఆవిర్భావదినోత్సవ వేడుకలను ఆత్మకూరులో శనివారం ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ ఆవిర్భవించి 50సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా స్వర్ణోత్సవ మహాసభలను ఘనంగా నిర్వహించారు. స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో తొలుత యూనియన్ సీనియర్లు యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. బైక్‌ర్యాలీ నిర్వహించారు. సీనియర్ నాయకులు శ్రీరాములు, ఎల్.కె.ప్రసాద్, సిఐటియు నాయకులు జి.శివప్రసాద్, జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి ఎం.గంగాధర్, జిల్లా ఆడిటర్ మల్లికార్జునరావు, జిల్లా మాజీ కార్యదర్శి శివప్రసాద్‌రావు తదితరులు యూనియన్ ఆవిఆర్భవం, సాగించిన పోరాటాలు, సాధించిన విజయాలను గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు అధ్యక్షులు మోహన్‌రావు, ప్రధానకార్యదర్శి ఖాదర్‌బాషా, అనంతసాగరం అధ్యక్షుడు వెంకటేష్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి




సాధిక్, ఏఎస్‌పేట అధ్యక్షుడు వరప్రసాద్, ప్రధానకార్యదర్శి ఖాజారహమతుల్లా, మర్రిపాడు ప్రధానకార్యదర్శి కటారి సుధాకర్, యుటిఎఫ్, సిఐటియు, ఎల్‌ఐసి తదితర సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం శిక్షణా కార్యక్రమాలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మెరుగైన గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీ సర్పంచులకు కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని రాష్ట్ర అబ్జర్వర్ రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం ఏఎస్పేట మండల ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఐఆర్‌డి రాష్ట్ర అబ్జర్వర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. గత పరిపాలన కంటే గ్రామపంచాయతీలు మరింత మంచి పరి పాలన అందించాలని ఉద్దేశంతో మూడు రోజుల నుంచి రీ ఫ్రెష్మెంట్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు జిల్లాలో మొదటి విడతలో 8, 9, 10వ తేదీలలో 25 మండలాలలోని గ్రామ సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం మెరుగుపరచడం, వీధి దీపాల నిర్వహణ, గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ అంశాలలో శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఇంకా మంచి సేవలు చెయ్యాలని ఉద్దేశంతో ఈ రీప్రెష్మెంట్ శిక్షణ ఇస్తున్నామని అబ్జర్వర్ రాజ్యలక్ష్మి తెలిపారు సర్పంచ్‌లు కార్యదర్శులు ఈ మూడు రోజులపాటు జరిగిన శిక్షణను సద్వినియోగం చేసుకోని మరింత గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు శిక్షణ లో పాల్గొన్న ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారి సి. శ్రీనివాసులు శిక్షణ అనంతరం అందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డివిజన్ పంచాయతీ అధికారి డి.నారాయణ, శిక్షణ నిర్వాహకులు పి.భరత్, షేక్ యస్ధానిభాష, ఎస్.ప్రతాప్, ఎంసీఓ ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో మహేష్‌బాబు జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో సినీకథానాయకుడు మహేష్ బాబు జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం అభిమానసంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు సయ్యద్ జమీర్‌బాషా ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి అందరికీ పంచి పెట్టారు. కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, చెరుకూరు కామాక్షయ్య నాయుడు, వైసీపీ నాయకుడు కొండా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొ న్నారు. జమీర్‌బాషా మాట్లాడుతూ.. 3వేలమంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు చేయించిన ఘనత మహేష్‌బాబుదేనన్నారు. 23సంవత్సరాల క్రితం ఘనవిజయం సాధించిన చిత్రం మురారి మళ్ళీ విడుదలైందని, ఈదపా కూడా చరిత్ర సృష్టిస్తుందని జమీర్‌బాషా పేర్కొన్నారు.

## యోగివేమన దూరవిద్యాకోర్సుల నోటిఫికేషన్ విడుదల

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయ దూరవిద్యా డిగ్రీ,పిజి కోర్సులకు నోటిఫికేషన్ విడుదలైందని ఆత్మకూరులోని శ్రీ షిరిడిసాయి డిగ్రీ, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎన్.రాజు తెలిపారు. ఎంఏ, ఎం.కామ్, ఎంబీఏ, బీఏ, బికామ్ కోర్సుల్లో అన్ని గ్రూపుల్లో దూరవిద్య ద్వారా అభ్యశించేందుకు ఆసక్తిగలవారు వినియోగించుకోవాలని రాజు కోరారు. ఎం.ఏలో హిస్టరి, పొలిటికల్‌సైన్స్, ఎకనామిక్స్, ఇంగ్లీష్, తెలుగు, సోషియాలజి, జర్నలిజం, ఎంకామ్‌లో కంప్యూటర్ కోర్సులున్నామని, బిఏలో హెచ్‌యిపి, హెచ్‌యిటి, హెచ్‌ఈఈ, బికామ్‌లో కంప్యూటర్ కోర్సులకు అవకాశం ఉందన్నారు. పీజీ, యూజీ కోర్సుల్లో చేరగోరు విద్యార్థులు వెంటనే తమను సంప్రతించాలని రాజు కోరారు. వివరాలకు 9440540910, 8297013555 నెంబర్లతో సంప్రతించాలని ఆయన కోరారు.

## ప్రారంభమైన జడ్పీ సర్వసభ్య సమావేశం

- పాల్గొన్న మంత్రులు నారాయణ, ఆనం, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యేలు
- ప్రజాప్రతినిధులకి స్వాగతం పలికిన జడ్పీ చైర్ పర్సన్ ఆనం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిలతోపాటు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, డీవీ కృష్ణా రెడ్డి, కె రామకృష్ణలు, కలెక్టర్ ఆనంద్, ఇతర ముఖ్య అధికారులు హాజరయ్యారు. నూతనంగా ఎన్నికై తొలిసారి జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన మంత్రులు, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలను జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ గౌరవంగా సత్కరించి స్వాగతం పలికారు.

## జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవోల నియామకం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 25 మంది ఎంపీడీవోలకు జిల్లాలోని మండలాలకు పోస్టింగ్ జారీ చేస్తూ జడ్పీ సీఈవో కన్నమనాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. 2024 ఎన్నికలు నిమిత్తం, రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు బదిలీలపై వెళ్లినవారు తిరుగు జిల్లాకి ప్రభుత్వం బదిలీ చేసిందని జిల్లాలో 25 మంది ఎంపీడీవోలను జిల్లాల్లో పోస్టింగ్ జారీ చేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**▶ 42 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్ర బృందం**



**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** 1982–83 సంవత్సరంలో ఏఎస్పేట జడ్పీహెచ్ స్కూల్లో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు శనివారం నెల్లూరు నగరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 41 సంవత్సరాల క్రితం తమ పదవ తరగతిలో చదివిన పాఠశాల పరిస్థితులను నాటి విద్యా విధానాన్ని వారి స్నేహితులతో కలిసి చదువుకున్న అనుభూతులు చిలిపి పాటలు చేష్టలను ఒక్కసారి గుర్తు చేసుకుని కన్నీటి ఆనందభాష్పాలతో ఒకరిని ఒకరు సుఖసంతోషాలను హావభావాలను వ్యక్తపరచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని సులోచన రూపకల్పన చేయగా సభా అధ్యక్షత స్థానాన్ని నాగిరెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి నాటి చిన్ననాటి పాటలను ఆటపాటలను మరోసారి గుర్తుచేసుకొని ఆనందాన్ని వ్యక్తపరిచేక్ కటింగ్ చేశారు త్వరలో మరోసారి అందరం కలుసుకొని తాము చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి సహాయ సహకారాలు అందిస్తామని తీర్మానం చేశారు. కార్యక్రమంలో సులోచన, నాగిరెడ్డి, ప్రసన్న, శ్రీనివాసులు, కరీముల్లా, రేణుకాదేవి, విజయ, వేణు ఆనాటితోటి విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రా గృహప్రవేశమహోత్సవంలో మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని నాయుడువీధిలో తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి చంద్రా వెంకటసుబ్బా నాయుడు–అమ్మణ్ణమ్మ దంపతులు నిర్మించిన నూతన గృహంలోకి శుక్రవారం రాత్రి గృహప్రవేశమహోత్సవం నిర్వహించి శనివారం సత్యనారాయణవ్రతం నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని చంద్రా దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, కంచర్ల శ్రీహరినాయుడు, తెలుగుదేశం నియోజకవర్గ నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, తెలుగుదేశం నాయకులు దావా పెంచలరావు, పులిమి శైలజారెడ్డి,తుమ్మల చంద్రారెడ్డి, చల్లా రవికుమార్‌రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, కేతా విజయభాస్కరరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, వైసిపి నాయకుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పలువురు కౌన్సిలర్లు, తెలుగుదేశం, ఇతర పార్టీల నాయకులు, మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ సర్దార్, కమీషనర్ షేక్ ఫజులుల్లా, పలువురు అధికారులు, చంద్రా బంధుమిత్రులు కార్యక్రమంలో పాల్గొని చంద్రా దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహం మీద దాడి హేయమైన చర్య

**రాష్ట్రంలో భారత రాజ్యాంగం కాకుండా, నారా వారి రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది : మాజీ మంత్రి కాకాణి**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** గత రెండు రోజుల క్రితం అంబేద్కర్ విగ్రహం మీద జరిగిన దాడి హేయమైన చర్య అని మాజీ మంత్రి కాకణి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైసీపీ కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహం ముందు క్యాండిల్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై దాడిపై స్పందించారు. గత ప్రభుత్వంలో వైస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో నదిబొడ్డున సుమారు 400కోట్లతో అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించి, స్మృతి వనన్ని ఏర్పాటు చేసి జాతికి అంకితం ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల మీద సామాన్యుల మీద అమాయకుల మీద ఏ విధంగా అయితే దాడులు జరుగుతున్నాయో నవభారత రాజ్యాంగ నిర్మాతగా దేశంలో సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ప్రజాస్వామ్య బద్ధంగా జీవించగలుగుతున్నారంటే దానికి కారణం అయినటువంటి అంబేద్కర్ గారి విగ్రహం మీద దాడి చేయడం, ఆ విగ్రహం ప్రారంభించిన టువంటి జగన్మోహన్ రెడ్డి పేరుని తొలగించడం నిజంగా దౌర్భాగ్యకరమని తెలిపారు. రాష్ట్రంలో భారత రాజ్యాంగం అమలు కాకుండా, నారా వారి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతుందని, దీనికి నిదర్శనమని ఈ దాడిని రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో శనివారం యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు కంభాల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు ప్రమా దకరంగా మారిన 117 జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు. పాఠశాలల పని వేళల సర్దుబాటు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఆర్థికంగా నష్టపోయిన ఉద్యోగులకు నూతనంగా ఏర్పాటై ప్రభుత్వం వెంటనే ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు దస్త గిరిఅహ్మద్, ఫణిరాజ్, మున్నా, కరీం, ఖాదర్ బాషా, సుబ్బారెడ్డి, అరాపత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాయింట్ కలెక్టర్‌గా కార్తీక్ నియామకం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా కే.కార్తీక్ నియామకమయ్యారు. విజయనగరం జాయింట్ కలెక్టర్‌గా పని చేస్తూ నెల్లూరు జిల్లా జేసీగా బదిలీపై రానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11మంది ఐఏఎస్ అధికారులు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఇందులో భాగంగా విజయనగరం జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న కార్తీక్‌ను నెల్లూరు జిల్లా జేసీగా నియమించారు. ఇక్కడ జేసిగా పనిచేస్తున్న సేతు మాధవన్ ఇటీవల పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా బదిలీ చైయగా ఇన్‌చార్జ్ చేసిగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ వ్యవహరిస్తున్నారు. జాయింట్ కలెక్టర్‌గా కార్తీక్ సోమవారం బాధ్యతలు తీసుకోనున్నారు.

## మాలకొండయ్యను పరామర్శించిన మేకపాటి




**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వరికుంటపాడు మండల బీసీ సెల్ అధ్యక్షులు పోలుబోయిన మల్లిఖార్జున యాదవ్ తండ్రి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాలకొండయ్య గత కొన్నిరోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయం తెలుసుకున్న ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి శనివారం మాలకొండయ్య నివాసంకి చేరుకుని మాల కొండయ్యని పరామర్శించి ఆరోగ్య విషయాలని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగుంటి శ్రీనివాసులు గవదకట్ల మల్లికార్జున, మాజీ సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, మండల జె సిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి రాయవరపు మధుసూదన్ రావు, మేడసాని చెన్నకేశవులు, దారపునేని చెన్నైరాయుడు, రేగులగడ్డ బంగారు బాబు, నాగరాజు, తిరుపతి రెడ్డి దాసరి ఎర్ర ఓవయ్య, మాల కొండయ్య, మాలకొండ రావు, సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూరు సీఐని కలిసిన టీడీపీ నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన జి.గంగాధరరావును తెలుగుదేశం కలసి శాలువలు, పుష్ప గుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్సులు సుంకర పెంచల చౌదరి, కేతా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా రైతు సంఘం కార్యదర్శి మద్దినేని నారాయణ, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు పయ్యావుల మారుతి నాయుడు, రాచూరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ మండలంలోని కొన్ని సమస్యలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంట లక్ష్మీపతి ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ ఆత్మకూరు మండల రైతు సంఘం అధ్యక్షుడు పాపిశెట్టి కృష్ణమోహన్ సిఐటియు ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య సిపిఎం పార్టీ ఆత్మకూరు పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు సిపిఎం పార్టీ పట్టణ సెక్రెటరియేట్ సభ్యుడు ఎం.నాగేంద్ర ఐద్వా నాయకురాళ్ళు లక్ష్మమ్మ, పద్మమ్మ టైలర్స్ యూనియన్ నాయకులు మహబూబ్ భాషా ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు దశయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పడుతాం.. పుస్తకాలు ఇవ్వండి !



- గ్రంథాలయాల్లో పాతవే దిక్కు
- ఐదేళ్లలో ఒక్కటి ఇవ్వని వైసీపీ ప్రభుత్వం
- కొత్త ప్రభుత్వం పైనే ఆశలు



1.మూతపడి దర్శనమిస్తున్న గ్రంథాలయం,



2.గ్రంథాలయంలో ఉన్న పాత పుస్తకాలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** వైసీపీ పాలకులు ఐదేళ్లు మాటలతోనే మాయచేశారు. నిరుద్యోగుల ఆశలు చిదిమేశారు. ఓటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే మెగా డీఎస్సీపై సంతకం చేశారు. ఉపాధ్యాయ ఖాళీలు గుర్తించారు. త్వరలో డీఎస్సీ ప్రకటన విడుదలయ్యే అవకాశం ఉంది. నిరుద్యోగులు పోటీ పడేందుకు సిద్ధమవుతున్నారు. కొందరు శిక్షణా కేంద్రాలకు వెళ్తున్నారు. మరికొందరు గ్రంథాలయాలకు వెళ్తున్నారు. ఆ గ్రంథాలయాల్లో మాత్రం పాత సిలబస్ పుస్తకాలే దర్శన మిస్తున్నాయి. వాటితో పోటీ పడేదెలా అంటూ నిరుద్యోగులు మదన పడుతున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయలేదు. కనీసం చదువుకోవడానికి గ్రంథాలయాలకు పుస్తకాలు ఇవ్వలేదు. కొత్త పాలకులే స్పందించి పుస్తకాలు అందుబాటులో ఉంచాలని నిరుద్యోగులు విన్న వించుకుంటున్నారు.

నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధీనంలో 61 గ్రంథాలయాలు 65 పుస్తక పంపిణీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఇందుకుగాను 124 మంది సిబ్బంది అవసరం కాగా 40 మంది రెగ్యులర్ సిబ్బంది 12 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. 61 గ్రంథాలయాల్లో 33 సొంత భవనాలు, రెండు అద్దె భవనాలు 26 అద్దె ఉచిత భవనాల్లో పనిచేస్తున్నాయి వీటి నిర్వహణకు నెలకు సుమారు 70 లక్షలు అవసరం అవుతుంది. కానీ జిల్లాలోని నగరపాలక సంస్థలు మున్సిపాలిటీలు జిల్లాలోని పంచాయతీలు సకాలంలో గ్రంథాలయ పన్ను సంస్థ నిధులకు జమ చేయకపోవడం వల్ల భవన మరమ్మతులు పాఠకులకు అన్ని వసతులు కల్పించలేక అభివృద్ధిలో కుంటుపడుతున్నాయి. జిల్లాలోని మున్సిపాలిటీలు పంచాయతీల నుండి సుమారు 41 కోట్లు సెస్ బకాయిలు రావలసి ఉంది. ఇందులో ఒక్క నెల్లూరు నగరపాలక సంస్థ రూ. 34.51లక్షల రూపాయలు సెస్ బకాయిలు. చెల్లించవలసి ఉంది ఇప్పటివరకు గ్రంథాలయాల్లో జిల్లావ్యాప్తంగా 52639 మంది సభ్యత్వాలు పొంది సేవలు పొందుతున్నారు. గత ప్రభుత్వం హయాంలో 2021- 22 సంవత్సర కాలంలో 89లక్షల రూపాయలతో నూతన పుస్తకాలు, 56లక్షల రూపాయలతో కంప్యూటర్లు ప్రింటర్లు లాప్టాప్‌లు కొనుగోలు చేయడమైనది. చాలా చోట్ల పాఠకులు కంప్యూటర్ సేవలు పొందుతున్నారు. సాంకేతిక సమస్యలు ఉన్న చోట ఈ సేవలు పొందలేక పోతున్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుండి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, వేసవి సెలవుల్లో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారే తప్ప పుస్తకాలు పంపిణీ ఊసే లేదు.

**మర్రిపాడులో వారానికి రెండు రోజులే :**

పుస్తకాల కొరతే కాకుండా సిబ్బంది కొరత కూడా జిల్లాలో ఎక్కువగా ఉండడంతో గ్రంథాలయాలు మూతపడి దర్శనమిస్తున్నాయి. దీంతో మర్రిపాడు గ్రంథాలయం వారానికి రెండు రోజులు మాత్రమే నడుస్తుండడంతో పాఠకులు పడరాని పాట్లు పడుతున్నారు. కనీసం పత్రికల్లో చదవడం కూడా కరువైంది. గత మూడేళ్లుగా ఈ తంతు జరుగుతున్న లైబ్రేరియన్ కూడా నియమించలేని పరిస్థితి దాపురించిందంటే ఎంత మాత్రం గ్రంథాలయాల పరిస్థితి ఉంటుందో స్పష్టంగా అర్థమవుతుంది. అందువలన జిల్లాల్లో ఉండేటటువంటి గ్రంథాలయాల్లో సిబ్బంది కొరత లేకుండా చేసి నూతన పుస్తకాల వరవడికి కూడా శ్రీకారం చుట్టాలని మండల ప్రజలతో పాటు పాఠకులు కోరుతున్నారు. అందుకు నూతన ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.


సూర్య www.suryaa.com

రిపోర్టర్స్ కావలెను



తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, కొండాపురం,దుత్తలూరు, వింజమూరు, సంగం, మనుబోలు, కడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరులలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1, LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు. సెల్: 9000 118811



## ఉద్యానవన పంటలపై రైతులకు అవగాహన



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం గౌరవరం గ్రామంలో శనివారం ఉద్యానవన పంటలపై రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం జరిగింది. ఆ శాఖ శాస్త్రవేత్త నారాయణస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. మిర్చి, బొప్పాయి, నిమ్మ పంటల చీడపీడ తెగుళ్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలను ఆయన వివరించారు. వేరు కుళ్ళు తెగులు నివారణకు ట్రైకోడెర్మా జీవన ఎరువులు వాడాలని సూచించారు. మండల అధికారి రాజశేఖర్, ఉద్యానవన పంటలకు సంబంధించి ప్రభుత్వ రాయితీలు, పథకాలను వివరించారు. వాటిని పొందేందుకు ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వి.యశోద, మై మునిషా, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొలగానిసత్రం ఆస్థుల పరిరక్షణ లక్ష్యం..

# ఆశయం సాధించడం సంకల్పం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీకొలగాని రామయ్య ధర్మసత్రం ఆస్థుల పరిరక్షణ, సత్రం ఏర్పాటు ఆశాయాలను కాపాడడమే లక్ష్యమని, అందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం ఆత్మకూరులోని తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఈ సత్రం స్థలంలో ఆక్రమణలు తొలగించి ఆస్థులను నిర్ణీతలక్ష్యం కోపం వినియోగపడేలా చర్యలు తీసుకుంటామని, దుకాణాదారులను తొలగించి అక్కడ షాపింగ్‌కాంప్లెక్స్ నిర్మించి అక్కడి వ్యాపారులకు కేటాయిస్తామని, నివాసాలున్నవారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపుతామన్నారన్నారని శ్రీధర్ పేర్కొన్నారు. కాగా మాజీ జెడ్పి చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఆయన బంధువులే అధికంగా అక్కడ ఆక్రమణదారులుగా ఉన్నారని, వాటిని కాపాడుకునేలా పేదలను అడ్డంపెట్టుకోజూస్తున్నారని, అనాదిగా నివాసాలున్నవారికి అన్యాయం జరుగకుండా ప్రత్యామ్నాయ స్థలాలు చూపుతామని మంత్రి స్పష్టం చేసిన సంగతి తెలియదా అని ప్రశ్నించారు. బొమ్మిరెడ్డి దేవాలయం నిర్మాణ సమయంలో అక్కడ అనాదిగా నివాసాలున్నవారిని ఇతర ప్రాంతాలకు తరలించలేదా అని శ్రీధర్ ప్రశ్నించారు. ఆయనకొక న్యాయం, ఇరుతకొక న్యాయమా అని శ్రీధర్ ప్రశ్నించారు. కొలగాని రామయ్యధర్మసత్రం ఏర్పాటు లక్ష్యం మేరకు అక్కడ దుకాణాలను, భవంతులను, ఇళ్ళను తొలగించి ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్నదే మంత్రి సంకల్పమని శ్రీధర్ పేర్కొన్నారు.

పేదలను రెచ్చగొట్టి వారిని అడ్డం పెట్టుకొని తమ ఆక్రమణలను కాపాడుకోవాలన్న బొమ్మిరెడ్డి ఈయోచన విరమించుకోవాలని, లక్ష్యసాధనకు సహకరిం చాలని శ్రీధర్ కోరారు. ఈసమావేశంలో సత్రంకు సంబందించిన పలు డాక్యుమెంట్లను విలేకరులకు చూపారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు జేపీ ప్రసాద్, కె.రాఘవేంద్ర, పి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కల్కి అవతార విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శనివారం నాడు కల్కి జయంతి సందర్బంగా రోడ్డు మార్గం నందు ఉన్న దశావతారాలలో ఒకటి ఐన కల్కి అవతారం వద్ద విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాధికారి ఎం.సుధీర్, ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు, అర్చక సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు మాట్లాడుతూ.. రేపు అనగా ఆదివారం నాడు స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్బంగా స్వామి వారికీ అబిషేకం, తిరుప్పావడ సేవ, విశేష పూజలు జరుగును అని భక్తులు అందరు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదంలు స్వీకరించవలసినదిగా తెలియజేశారు.